aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610

VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
బుధవారం
15-04-2026 సంపుటి : 01 సంచిక :24 పేజీలు : 08 వెల :₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

## జాతీయ రహదారులపై
# ఓవర్‌లోడ్‌కు చెక్

- ఇకనుంచి భారీగా జరిమానా విధింపు
- నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన

3 లో



## రిక్షా, ట్యాక్సీ డ్రైవర్లకు
# మరాఠీ రావాల్సిందే..



- మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశం..
- మే 1 నుంచి అమలు

న్యూఢిల్లీ-14ఏప్రిల్ (మహాప్రభ ).
మాతృభాష అమలు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై మహారాష్ట్రలో రిక్షాలు, ట్యాక్సీలు నడిపే డ్రైవర్లకు మరాఠీ భాష రావాల్సిందే అంటూ ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయం మాతృభాషను అమలు చేయాలనే ఆలోచనకన్నా.. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. -మిగతా 3 లో



## బీహార్ సీఎం పదవికి నితీశ్
# రాజీనామా

- కొత్త సీఎంగా బీజేపీకి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్

పాట్నా-14ఏప్రిల్ (మహాప్రభ ).
బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు.
-మిగతా 3 లో

## దేశానికి గాంధీ, అంబేడ్కర్
# రెండు కళ్లు

### బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి

- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,-14ఏప్రిల్ (మహాప్రభ ).
:దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు.
-మిగతా 3 లో








## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

- ఉదయం 10.31గంటలకు విడుదల
- ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడి




అమరావతి-14ఏప్రిల్ (మహాప్రభ ).
ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు
-మిగతా 3 లో

## మోడీకి ట్రంప్ ఫోన్ కాల్..



3 లో



## తమిళనాడు బీజేపీ ఎన్నికల
# మేనిఫెస్టో విడుదల

- మహిళలకు ఉచిత సిలిండర్, నెలకు రూ.2,000
- చిన్న తరహా, కుటీర పరిశ్రమలకు వడ్డీ లేకుండా రూ.50,00,000 వరకు రుణాలు
- రైతులకు అదనంగా రూ.3,000 ఆర్థిక సాయం
- జల్లికట్టులో పాల్గొనే ఎద్దుల్ని పెంచేవారికి ప్రతినెలా రూ.2,000 ఆర్థిక సాయం
- జల్లికట్టులో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం

న్యూఢిల్లీ -14ఏప్రిల్ (మహాప్రభ ).
తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. చెన్నైలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఈ మేనిఫెస్టో విడుదల చేశారు. మంగళవారం తమిళ నూతన సంవత్సరం కావడం విశేషం. ఈ సందర్భంగా పార్ట మేనిఫెస్టో విడుదల చేయడం మంచి పరిణామం అని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, బీజేపీ నేతలు కే అన్నామలై, తమిళిసై సౌందరరాజన్ వంటి కీలక నేతలు పాల్గొన్నారు.ఇక, ప్రజలకు అనేక ఉచిత పథకాల్ని బీజేపీ ప్రకటించింది.
-మిగతా 3 లో

## 543 నుండి 850కి పెరగనున్న
# ఎంపీ స్థానాలు!



- పార్లమెంట్‌లో మహిళలకు 273 సీట్లు ఖాయం?
- ఏప్రిల్ 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు.
- నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం ముసాయిదా సిద్ధం.

న్యూఢిల్లీ-14ఏప్రిల్ (మహాప్రభ ).
పార్లమెంట్‌లో లోక్‌సభ సీట్ల పెంపుపై కేంద్రం తాజా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీని ప్రకారం లోక్‌సభ సీట్లు 543 నుంచి 850కి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు తగిన డ్రాఫ్ట్ కాపీని రూపొందించిన కేంద్రం పార్లమెంట్‌లోని పార్టీలకు, ఎంపీలకు అందజేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో మూడు రోజులపాటు ఈ సమావేశాలు జరుగుతాయి.కేంద్ర ప్రతిపాదనల ప్రకారం.. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 ఎంపీ సీట్లు 850కి పెరుగుతాయి. ఇందులో రాష్ట్రాల్లో 815 స్థానాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును కూడా -మిగతా 3 లో

## పదేళ్ల దుర్మార్గ
## పాలనలో లక్షల దోపిడీ

- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కేటీఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్



ఖమ్మం-14ఏప్రిల్ (మహాప్రభ ).
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని -మిగతా 3 లో

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ
# కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

ఖమ్మం,-14ఏప్రిల్ (మహాప్రభ ).
దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి -మిగతా 3 లో

INDIAN NATIONAL CONGRESS
ALL INDIA MAHILA CONGRESS



## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

- లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా
- ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ -14ఏప్రిల్ (మహాప్రభ ).
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, -మిగతా 3 లో



## ప్రపంచం ముందు పాక్ పరువు బజారున

- ఇరాన్-అమెరికా చర్చలు జరిగిన హోటల్ బిల్లు కూడా చెల్లించలేని పాకిస్తాన్!
- హోటల్ నోటీసులతో అసలు రంగు బయటపడింది. ట్రంప్ ప్రశంసలు కురిపించిన వేళ..
- అప్పుల ఊబిలో షెహబాజ్ ప్రభుత్వం.

3



# “సమానత్వ సందేశంతో అంబేద్కర్ జయంతి వేడుకలు”





పోతారం



శివంపేట



అల్లిపూర్

**శివంపేట ఏప్రిల్ 14 (మహాప్రభ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల చౌరస్తాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఆయన చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని కొనియాడారు. విద్య, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు, యువకులు అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రసంగాలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టారు ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అడుగుజాడల్లో నడుద్దాం.

-చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్.

-మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**మెదక్ జిల్లా -14ఏప్రిల్ (మహాప్రభ ).** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు పిలుపునిచ్చారు.భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏం గంగాధర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్.
మాట్లాడుతూ...డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని తెలిపారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సమానత్వం,సామాజిక న్యాయం సాధనలో అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి.నరేష్ గౌడ్, కౌన్సిలర్లు ఎండి మన్సూర్ అహ్మద్, అరుణ సిద్దిరాములు, గంట సంపత్, హరిత నర్సింగ్ రావు, శశాంక్, అవారి రాజశేఖర్, తడుపునూరి శివరామకృష్ణ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు బొజ్జ పవన్, సయ్యద్ ఉమర్,ఎండి ఆమెన్,ముజాంబిల్, సండే శ్రీకాంత్,షఫీ,దయాసాగర్, బాలరాజు యాదవ్,గూడూరు ఆంజనేయులు,లంబాడి దేవుల నాయక్, ప్రవీణ్, స్వరూప,దానోల భవాని,గోదాల కృష్ణ, జాయ్ జాయ్ ముర్రే, ప్రభాకర్, ప్రవీణ్ గౌడ్, పిల్లి కొట్టాల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి గౌరవం తీసుకొచ్చిన మహేష్ యాదవ్..

-స్టేట్ 5 ర్యాంక్ సొంతం



**శివంపేట ఏప్రిల్ 14 (మహాప్రభ):** శివంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ ఇంటర్ BiPC ఫలితాల్లో 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 5 వ ర్యాంక్ సాధించాడు. ఈ ఫలితాన్ని సాధించిన మహేష్ ను సర్పంచ్ పెంజల మమత నర్సింహ యాదవ్ శాలువాతో సన్మానించారు. అలాగే మొదటి సంవత్సరంలో రామ, దిక్షిత ,వరంగల్ ప్రతిభ చాటిన రామ, దీక్షిత, వరుణ్, వెంకటేష్ గౌడలను కూడా అభినందించారు. గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**-ఆయన అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దాం**
**-ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**
**-నివాళులర్పించిన కలెక్టర్ ప్రతిమాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా -14ఏప్రిల్ (మహాప్రభ ).** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నా రు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడి ఎస్ యు ఆధ్వర్యంలో ఘనంగా జార్జిరెడ్డి 54 వ వర్ధంతి




**గాంధారి ఏప్రిల్ 14 (మహాప్రభ)** గాంధారి మండలకేంద్రంలోని స్థానిక గిరిజన బాలుర వసతి గృహంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో జర్జిరెడ్డి 54 వ వర్ధంతి ఘనంగా నిర్వహించరూ ఈ సందర్భంగా పి డి యస్ యు జిల్లా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ జర్జిరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో 1972,ఏప్రిల్ 14 ఏబీవీపీ ఆర్ ఎస్ ఎస్ గుండాల దాడిలో హత్య గవించబడ్డాడు అన్నారు. యూనివర్సిటీ లో నాడు పేద గ్రామీణ విద్యార్థుల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడారన్నారు మహిళలల పై జరిగే ర్యాగింగ్ వ్యతిరేకంగా పోరాడాడు అన్నారు మతోన్మాదానికి వ్యతిరేకంగా,దోపిడీ లేని సమాజం కోసం సమసమాజ స్థాపనకోసం పోరాడి అమరుడయ్యాడు అన్నారు.
నేటి విద్యార్థులు యువత జర్జి రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని సమాజం లో జరిగే దోపిడీ పిడనాలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపన కోసం పోరాడాలన్నారు
ఈ కార్యక్రమంలో పీ డీ యస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు మోజీ రామ్ విద్యార్థులు రమేష్, రాజు నవీన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం గర్వించేలా గుర్జాల్ తండా యువకుడు



**గాంధారి ఏప్రిల్ 14 (మహాప్రభ)** గాంధారి మండలం గుర్జాల్ గ్రామం గ్రామం విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్ల గాంధారి మండలం గుర్జాల్ తండా గ్రామానికి చెందిన విద్యార్థి గోతి శ్రీనాథ్ (రామారావ్) అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఎంపీసీ గ్రూపులో మొత్తం 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి ూా గ్రేడ్‌తో మెరిసాడు.
సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన శ్రీనాథ్ ఈ విజయంతో తన కుటుంబానికి, గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. అతని కృషి, పట్టుదల, సమయపాలన ఈ విజయానికి మూలకారణమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు శ్రీనాథ్‌ను అభినందిస్తూ, అతను భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇతర విద్యార్థులకు శ్రీనాథ్ ఒక స్ఫూర్తిదాయక ఆదర్శంగా నిలిచాడు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నిజాంపేట- ఏప్రిల్ 14 ( మహాప్రభ )** మెదక్ జిల్లా నిజాంపేట మండల బచ్చురాజ్ పల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు అధికారులు యువజన సంఘాలు, నాయకులు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ శైలజ-శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి ని ఘనంగా నిర్వహించారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతో ముందు చూపుతో భారత రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, బీసీ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వదేశీ జాగరణ మంచ్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**మెదక్ జిల్లా -14ఏప్రిల్ (మహాప్రభ )** స్వదేశీ జాగరణ మంచ్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని స్థానిక ఆచార్జీ ఐఐటీ అకాడమీలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి సీనియర్ అధ్యాపకులు బండి వెంకట్ ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు అని, స్వతంత్ర భారతదేశానికి మొదటి న్యాయ శాఖ మంత్రిగా సేవలందించారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. దేశానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించిందని అన్నారు. అలాగే విద్య ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యమవుతుందని, జ్ఞానం ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన విద్యార్థులకు సూచించారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర విచార ప్రముఖ్ డాక్టర్ నారాయణ గుప్తా, కో-కన్వీనర్ పతాంజలి విజయ్ కుమార్, సంపర్క్ ప్రముఖ్ మధుసూదన్ యాదవ్, ఆచార్జీ అకాడమీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు బాలకృష్ణ, శ్రీకాంత్, అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శివంపేటలో కాంగ్రెస్ బలం పెంపు.. పలువురు నాయకుల చేరిక



**శివంపేట ఏప్రిల్ 14 (మహాప్రభ):** శివంపేట మండలంలోని దంతాన్‌పల్లిలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ మమత నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి, శ్రీనివాస్, కుమార్, కృష్ణ భాస్కర్, భూదయ్యలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుందని ఈ సందర్భంగా రాజిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సిపిఎం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాంధారిలో ఘనంగా అంబేద్కర్ వేడుకలు



**గాంధారి ఏప్రిల్ 14 (మహాప్రభ)** గాంధారి మండల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ నాయకులు పలు గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు, కుల సంఘాలు, దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బాబా సాహెబ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా

మొదటి తరువాయి

ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

## తమిళనాడు బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

మొదటి తరువాయి

సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం వంటి అంశాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ మేనిఫెస్టో రూపొందించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. మేనిఫెస్టోలోని కీలక హామీలివి. మహిళలకు ప్రతి నెలా రూ.2,000 ఆర్థికసాయం, ప్రతి కుటుంబానికి ఏటా రూ.10,000 ఆర్థిక సాయం, ఉచిత గ్యాస్ సిలిండర్, జీరో ఎఫ్ఐఆర్ రిపోర్టింగ్ సిస్టమ్ అమలు, క్రూరమైన నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, బస్సులు, స్కూళ్లు, యూనివర్సిటీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, అర్హులైన మహిళలు ఈ స్కూటర్లు కొనుక్కునేందుకు రూ.25,000 ఆర్థిక సాయం, స్వయం సహాయక గ్రూపులకు, చిన్న తరహా, కుటీర పరిశ్రమలకు వడ్డీ లేకుండా రూ.50,00,000 వరకు రుణాలు, రైతులకు అదనంగా రూ.3,000 ఆర్థిక సాయం, జల్లికట్టులో పాల్గొనే ఎద్దుల్ని పెంచేవారికి ప్రతినెలా రూ.2,000 ఆర్థిక సాయం, జల్లికట్టులో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం, మహిళల పేరు మీద ఇల్లు కొంటే మూడు శాతం తక్కువ స్టాంప్ డ్యూటీ విధింపు వంటివి ఉన్నాయి. తమిళనాడులో ఈ నెల 23 అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ 234 అసెంబ్లీ సీట్లున్నాయి. 5.67 కోట్ల మంది ఓటర్లున్నారు. 44 ఎస్సీ సీట్లు, 2 ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు. మే 4న ఫలితాలు వెలువడుతాయి. డీఎంకే, ఏఐఏడీఎంకే, టీవీకే, బీజేపీ, కాంగ్రెస్ ప్రధాన పార్టీలుగా పోటీ చేస్తున్నాయి.

## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటి తరువాయి

మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

## జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌కు చెక్

**-ఇకనుంచి భారీగా జరిమానా విధింపు**
**-నేటినుంచే అమల్లోకి వచ్చిన నిబంధన**



న్యూఢిల్లీ

జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాలకు విధించే జరిమానాలను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సవరించింది. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అంటే నేటినుంచే అమల్లోకి వస్తాయి. దీని ప్రకారం.. వాహనానికి అనుమతించిన బరువు కంటే అదనంగా ఉన్న భారాన్ని బట్టి జరిమానా వసూలు చేస్తారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఫీ ఫోర్త్ అమెండ్‌మెంట్ రూల్స్, 2026ని మోర్త్ నోట్గి÷ చేసింది. 10 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు ఎటువంటి జరిమానా విధించరు. 10 నుంచి 40 శాతం వరకు ఓవర్‌లోడ్‌కు సాధారణ టోల్ రుసుము కంటే 2 రెట్లు అధికంగా రుసుము వసూలు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ ఓవర్‌లోడ్‌తో వెళితే సాధారణ టోల్ రుసుము కంటే 4 రెట్లు అధికంగా విధిస్తారు. ఓవర్‌లోడ్‌కు విధించే జరిమానాను ఫాస్టాగ్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఎ÷–లాజా వద్ద బరువు కొలిచే ఏర్పాటు లేకపోతే ఎలాంటి రుసుములూ ఉండవు. రహదారుల భద్రతను పెంపొందించడం, రహదారి మౌలిక సదుపాయాలను రక్షించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## రిక్షా, ట్యాక్సీ డ్రైవర్లకు మరాఠీ రావాల్సిందే..

మొదటి తరువాయి

మహారాష్ట్రలో మే 1 నుంచి రిక్షాలు, ట్యాక్సీలు నడిపే డ్రైవర్లకు మరాఠీ భాషపై కనీస అవగాహన ఉండాలని రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్త కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. రవాణా శాఖ దీనిపై స్పెషల్ డ్రైవ్ చేపడుతుందని, ఈ మేరకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కనీస మరాఠీ భాష మాట్లాడటం, అర్థం చేసుకోవడం రాని డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. "మే 1న మహారాష్ట్ర దినోత్సవం. ఆ రోజు నుంచి రాష్ట్రంలో లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు మరాఠీ తెలిసి ఉండాలి. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపడతాం. 59 ప్రాంతీయ, ఉప ప్రాంతీయ కార్యాలయ పరిధిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లు టెస్టులు పాసవ్వాలి. మరాఠీ రాయడం, చదవడం వచ్చి ఉండాలి" అని మంత్రి ప్రతాప్ సర్నాయక్ అన్నారు. డ్రైవర్లతో కమ్యూనికేషన్ సందర్భంగా ప్రయాణికుల నుంచి వచ్చిన వేలాది ఫిర్యాదుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ముంబై మెట్రోపాలిటన్ పరిధిలో ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రాంతీయ భాష నేర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న వారు ఆ ప్రాంతపు భాష నేర్చుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ తమ మాతృభాషపై గర్వపడాలని అభిప్రాయపడ్డారు.

## 543 నుండి 850కి పెరగనున్న ఎంపీ స్థానాలు!

మొదటి తరువాయి

పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. ప్రస్తుతం నారి శక్తి వందన్ అభినియం పేరుతో ఈ బిల్లును ప్రవేశపెట్టబోతుంది కేంద్రం. 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ప్రస్తుతానికి మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తారు. దీని ప్రకారం మహిళలకు పార్లమెంట్‌లో 273 సీట్లు వచ్చే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లును, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును త్వరలోనే పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని కేంద్రం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఈ రెండింటిని 2029 లోక్‌సభ ఎన్నికల్లో అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ఒక కమిటీని నిర్ణయిస్తుంది. ఈ కమిటీయే మహిళలకు సీట్లు కేటాయిస్తుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలైతే పార్లమెంట్‌తోపాటు రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మహిళలకు సీట్లు పెరుగుతాయి. ఈ బిల్లులు అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 55, ఆర్టికల్ 81లను సవరించాలి. ఇది 131వ రాజ్యాంగ సవరణ అవుతుంది.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

మొదటి తరువాయి

బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని

తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల



నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# మోడీకి ట్రంప్ ఫోన్ కాల్..

**-హర్మూజ్ జలసంధి, ద్వైపాక్షిక సంబంధాలపై సంభాషణ..!**

న్యూఢిల్లీ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను నిలువరించేందుకు మధ్యవర్తిత్వం వహించి పాకిస్థాన్ విఫలమైన వేళ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఫోన్‌లో నలభై నిమిషాల పాటు సంభాషించుకున్న ఇరువురు హర్మూజ్ జలసంధి, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం గురించి చర్చించుకున్నారు. ట్రంప్ తనకు ఫోన్ చేశారని, ఇద్దరి మధ్య ద్వైపాక్షిక అంశాలు ప్రస్తావనకు వచ్చాయని మంగళవారం ఎక్స్ వేదికగా మోడీ పంచుకున్నారు. ఇరాన్, అమెరికా మధ్య రెండో



దఫా చర్చల వార్తలు ఊపందుకున్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోడీతో డొనాల్డ్ ట్రంప్ ఫోన్‌లో మాట్లాడడం ప్రాధాన్యం సంతరించుకుంది. హర్మూజ్ జలసంధి సంరక్షణ, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై మోడీ, ట్రంప్ చర్చించుకున్నారు. నా స్నేహితుడు డొనాల్ట్ ట్రంప్ నుంచి ఫోన్ వచ్చింది. భారత్ అమెరికా మధ్య వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం గురించి ఇద్దరం మాట్లాడుకున్నాం. భవిష్యత్‌లో అన్ని విభాగాల్లో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఇద్దరం కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలోని పరిస్థితులపై, హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, సురక్షితంగా ఉంచడం ఎంత ముఖ్యమో కూడా చర్చించాం' అని మోడీ ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

మొదటి తరువాయి

సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

మొదటి తరువాయి

సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రపంచం ముందు పాక్ పరువు బజారున

**-ఇరాన్-అమెరికా చర్చలు జరిగిన హోటల్ బిల్లు కూడా చెల్లించలేని పాకిస్తాన్!**
**-హోటల్ నోటీసులతో అసలు రంగు బయటపడింది.**
**-ట్రంప్ ప్రశంసలు కురిపించిన వేళ.. అప్పుల ఊబిలో షెహబాజ్ ప్రభుత్వం.**

న్యూఢిల్లీ



ఇరాన్–అమెరికా మధ్య శాంతి చర్చలకు వేదికగా నిలిచి, ప్రపంచం ముందు గొప్పలు పోతున్న పాకిస్తాన్ అసలు వ్యవహారం ఇప్పుడు బయటపడింది. రెండు దేశాల మధ్య చర్చలకు వేదికైన ఇస్లామాబాద్‌లోని హోటల్ బిల్లు కూడా చెల్లించలేక ప్రపంచం ముందు అవమానం పాలైంది. ఇరాన్–అమెరికా మధ్య పాకిస్తాన్ వేదికగా ఇటీవల శాంతి చర్చలు జరిగాయి. ఏప్రిల్ 10–12 వరకు ఇస్లామాబాద్‌లోని హోటల్ సెరెనా వేదికగా శాంతి చర్చలు జరిగాయి. దీనికి ఇరు దేశాలకు చెందిన అగ్రనేతలు హాజరయ్యారు. వీరికి పాక్ ప్రభుత్వం ఆతిథ్యం ఇచ్చింది. అంటే, ఇక్కడి ఆతిథ్య ఖర్చుల్ని పాక్ భరించాలి. ఇక.. ఈ చర్చలు విఫలమైన సంగతి కూడా తెలిసిందే. ఈ చర్చలు నిర్వహించడం ద్వారా ప్రపంచం ముందు తాము ఈ ప్రాంతంలో మధ్యవర్తిత్వం వహించగల సత్తా ఉన్న దేశంగా చాటింపు చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా పాకిస్తాన్‌ను పొగిడాడు. పాక్ ప్రధాని షెహబాజ్, సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇంతఖ్యాతి పొందిన పాకిస్తాన్ ఇప్పుడు ఇదే విషయంలో ప్రపంచం ముందు అభాసుపాలైంది.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

మొదటి తరువాయి

వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.



**గడ్డి అన్నారం -1 4ఏప్రిల్ (మహాప్రభ)**



ఘనంగా నిర్వహణ పారిశుభ్ర కార్మికులకు గౌరవ సత్కారం

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా బీజేపీ గడ్డిఅన్నారం డివిజన్ దళిత మోర్చా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. డివిజన్ దళిత మోర్చా అధ్యక్షులు మహేందర్ రాజు, లోకేష్ ఆధ్వర్యంలో పలు చౌరస్తాలలో జయంతి వేడుకలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు అయిన సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. అనంతరం జిహెచ్ఎంసి పారిశుభ్ర కార్మికుల కాళ్లు కడిగి, వారిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. నగర పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కృషి చేస్తున్న వారి సేవలు అమూల్యమని కొనియాడుతూ, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ప్రకాష్, బీజేపీ సీనియర్ నాయకులు చిలకూరి రామ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్ చారీ, శ్రీధర్ రెడ్డి, శ్రవణ్, కేశవ్, సిరి రెడ్డి, ఒట్టే రాజు, బాబు చౌదరి, బీష్మ చారీ, రత్నం, సతీష్, మణిదీప్, వివేక్ చారీ, హరీష్ రాహుల్, దినేష్, శ్రీనివాస్ యాదవ్, వినోద్, సిద్ధు, గిరీష్, నరేందర్, రఘునందన్ జోషి, టీంకు, పవన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పి అండ్ టి కాలనీలో అంబెడ్కర్ జయంతి వేడుకలు

**బాబాసాహెబ్ విగ్రహానికి భవాని ప్రవీణ్ కుమార్ ఘన నివాళి**

**గడ్డి అన్నారం - 14 ఏప్రిల్ (మహాప్రభ)**





భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ పి అండ్ టి కాలనీ చౌరస్తాలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం, జై భీమ్ జోహార్ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అనే నినాదాలతో పి అండ్ టి కాలనీ చౌరస్తా మార్మోగింది. ఈ సందర్భంగా భవాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ కలలను నిజం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ శ్రామికుడు కూడా పాలకుడిగా ఎదగాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్ గారి మార్గం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతంపేటలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**గన్నేరువరం,- 14 ఏప్రిల్ (మహాప్రభ)**




అంతంపేట గ్రామపంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు జరిగాయి. గ్రామ సర్పంచ్ వెంకటయ్య యాదవ్, ఉప సర్పంచ్ హరికృష్ణ మహారాజ్, గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాజు, సాయికిరణ్, లక్ష్మణ్, బన్నీ, సైదులు, రమేష్, నవీన్, రాజేష్, నితిన్ మరియు ఇతరులు హాజరై అంబేద్కర్ ఆశయాలను స్మరించారు. ప్రజలు సమానత్వం, న్యాయం, విద్య ప్రాముఖ్యతపై అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించాలని ప్రతిజ్ఞ చేశారు.

### విజయవంతంగా ముగిసిన

## ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమం

**కరీంనగర్,- 14 ఏప్రిల్ (మహాప్రభ)**



కరీంనగర్ గణేష్ నగర్‌లోని ఒడిసి స్కూల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజకుమార్, బిఎల్ఓ జ్యోతి, బిఎల్ఓ శంకరమ్మ పాల్గొన్నారు. స్థానిక 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ, శ్రీనివాస్‌తో పాటు డివిజన్ ప్రజలు కూడా హాజరయ్యారు. ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# భారతరత్న డా॥బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన





- దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ .

**దేవరకొండ ఏప్రిల్ 14( మహాప్రభ )**

ఈ శతాబ్దపు మహా మేధావి,కోట్లాది బ్రతుకుల్లో భరోసాగా అన్నపు కంచంలో మెతుకై మెరిసిన అన్నార్తుల ఆశా దీపమైన “ డా”బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిసందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలో డా॥బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు .సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని ఆయన కొనియాడారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి. డి.ఎస్.పి. శ్రీనివాసరావు. ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ పున్నశైలజ వెంకటేశ్వర్లు. అంకూర్ దేవయ్య. మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ. కంబాలపల్లి ఆనంద్. అంకురి శివప్రసాద్. మాతంగి శ్రీనివాస్. ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది గిరి. కొండల్. బత్తుల అమర్. ప్రజాప్రతినిధులు. నాయకులు. న్యాయవాదులు. తదితరులు పాల్గొన్నారు

# అగ్నిమాపక సిబ్బందికి ఘన సన్మానం

**దేవరకొండ ఏప్రిల్ 14( మహాప్రభ )**

వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో జాతీయ అగ్నిమాపక దినోత్సవ పురస్కరించుకొని వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందికి శాల్వాతో ఘన సన్మానం నిర్వహించారు అదేవిధంగా రెండు సీలింగ్ ఫ్యాన్లు బహుకరించారు ~~× జాల వెంకటరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో 66 మంది సిబ్బంది అభాసులైన సందర్భంగా జాతీయ అగ్నిమాపక దినోత్సవం జరుపుకుంటున్నారని ఈ జాతీయ అగ్నిమాపక దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్



మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు అగ్నిమాపక సిబ్బందిని గుర్తించి కాలువతో సన్మానించడం చాలా ఆనందంగా ఉందని ఆయన కొనియాడారు

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 10 వ వార్డ్ కౌన్సిలర్ గుద్దెటి మాధవి సత్యంగారు ముఖ్య అతిథిగా పాల్గొని అగ్నిమాపక సిబ్బందికి జాతీయ అగ్నిమాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖాజ లు బిలీదే మాధవి గోవిందు కొండయ్య వాసవి క్లబ్ జాయింట్ సెక్రెటరీ నీల సంజీవ కుమార్ వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి వెంకన్న వాసవి క్లబ్ కార్యదర్శి బెలిదె రవీందర్ వాసవి క్లబ్ సభ్యులు నీల ప్రణీత్ అగ్నిమాపక సిబ్బంది సైదా నాయక్.నాగరాజు చందూలాల్ జహంగీర్ .రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడ లలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి





**దేవరకొండ ఏప్రిల్ 14( మహాప్రభ**

దేవరకొండ పట్టణంలో నీ వాడ వాడలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆర్ఐ రెడ్డి. గిరి. కొండల్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ బస్సు డిపోలో డిపో మేనేజర్ విజయ కుమారి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నిర్వహించారు. కోర్టు హాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మండల న్యాయ సేవ సమస్త చైర్మన్ జడ్జి అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ రూపకల్పణాలు. ఆయన చేసిన పాత్రలను గుర్తు చేశారు సమాజంలో సామాజిక సమానత్వం. కుల వివక్ష నిర్మూలనపై ఆయన చేసిన సేవలు చీరస్మరణీయమని ఆమె కొనియాడారు, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. గుడిపల్లి మండలంలోని చెలికమర్రి గ్రామం లో సర్కిల్ వద్ద గల ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు మాజీ శాసనసభ్యులు నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్లా నాయక్ పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్, ఏపీ సి ఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి అంజిరెడ్డి. టీవీ

# విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు

### -మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

**మెదక్ జిల్లా. 14ఏప్రిల్ (మహాప్రభ)**

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మెదక్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ఏడవ రోజైన మంగళవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈ జెఏసి) పిలుపు మేరకు ఆర్టిజన్లు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఆర్టిజన్లకు ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని,2026 పిఆర్సివి,మెడికల్ లీవులు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. గ్రేడ్ చేంజ్,పీస్ రేటు కార్మికులకు,అన్ మ్యాన్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోల్ టు పోల్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు.




వినియోగదారులకు 24గంటలు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నా,తాము మాత్రం చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలిపారు. ఆర్టిజన్ ల పట్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలు ఒకేలా ఉన్నాయని రోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,విద్యుత్ యాజమాన్యం కల్పించుకుని వారికి రావాల్సిన న్యాయ పరమైన అన్ని హక్కులను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,నాయకులు మామిళ్ళ ఆంజనేయులు,కౌన్సిలర్ బట్టి ఉదయ్, మహిళా ఆర్టిజన్లు జెఏసి నాయకులు జంగం శరత్,పృథ్వీ గౌడ్, శ్రీశైలం,శ్రీనివాస్,బి.చంద్ర భానప్ప,నాగరాజు, వెంకటచారీ,రాజుగౌడ్, మొగులయ్యా,బుస్ససత్యం గుప్తా,పోల శ్రీనివాస్, రమావత్ హరినాయక్,
రమావత్ గోపాల్ నాయక్, రమావత్ పూల్య నాయక్, కిషన్,అశోక్,మోహన్,పరశురామ్,నర్సింలు,సుధాకర్, సాయిలు,యాదగిరి,సూర్య రమేష్,శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్,గంగారం,తదితరులు పాల్గొన్నారు. మెదక్ డివిజన్ డివిజన్ కార్యాలయం ముందు కార్మికులు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి తమ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం

**తూప్రాన్, ఏప్రిల్ 14. (మహాప్రభ)** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం తూప్రాన్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జెల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మన్నె భాను ప్రసాద్ లు ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకలు మన్నె భాను ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ రంగ కృష్ణ, ఎస్ ఐ గంగరాజు, మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, కౌన్సిలర్ లు రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్, కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్త, బొద్దు జ్యోత్స్న వేణు, కుమ్మరి చెలిమెల రాములు, యావాపూర్ సర్పంచ్ యాంజాల స్వామి, నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, పురం రవి, యాంజాల విఠల్ రెడ్డి, రామునిగారి శ్రీశైలంగౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, సీనియర్ జర్నలిస్ట్ శివ శంకర్ గౌడ్, శివ కృష్ణ గౌడ్, చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జంగంపేట మల్లిఖార్జున్ గౌడ్, కానిస్టేబుల్ రాజు, తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల కృష్ణ, మన్నె భాను ప్రసాద్, సర్గల నర్సింలు, పర్స నర్సింగ్ రావు, గజ్జెల భిక్షపతి, మన్నె శ్రీనివాస్ రావు, సామల అశోక్,



ఏర్పుల లక్ష్మణ్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఏర్పుల సాయిప్రసాద్, మొడభోయిన నర్సింగ్ రావు, దాసరి ఆంజనేయులు, మొడబోయిన ఎల్లం లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అందరం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ రంగ కృష్ణ, ఎస్ ఐ గంగరాజు, మున్సిపల్ చైర్మన్ బొంది రజినీ రవీందర్ గౌడ్, కౌన్సిలర్ లు రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్, కోడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్త, బొద్దు జ్యోత్స్న వేణు, కుమ్మరి చెలిమెల రాములు, యావాపూర్ సర్పంచ్ యాంజాల స్వామి, నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, పురం రవి, యాంజాల విఠల్ రెడ్డి, రామునిగారి శ్రీశైలంగౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, సీనియర్ జర్నలిస్ట్ శివ శంకర్ గౌడ్, శివ కృష్ణ గౌడ్, చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జంగంపేట మల్లిఖార్జున్ గౌడ్, కానిస్టేబుల్ రాజు, తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల కృష్ణ, మన్నె భాను ప్రసాద్, సర్గల నర్సింలు, పర్స నర్సింగ్ రావు, గజ్జెల భిక్షపతి, మన్నె శ్రీనివాస్ రావు, సామల అశోక్, ఏర్పుల లక్ష్మణ్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఏర్పుల సాయిప్రసాద్, మొడభోయిన నర్సింగ్ రావు, దాసరి ఆంజనేయులు, మొడబోయిన ఎల్లం తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి 135 వ వేడుకలు ఘనంగా జరిగాయి



**దేవరకొండ ఏప్రిల్ 14( మహాప్రభ )** భారతీయ జనతా పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 135 జన్మదిన సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ బిజెపి మాజి రాష్ట్ర కార్యదర్శి వనం పుష్పలత బిజెపి సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ నేతాల వెంకటేశ్వర్లు ఇడం రవికుమార్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్రీయాల నాగేంద్ర నీల సుమన్ బెల్దే మాధవి చిత్రం ఉదయ్ మునగపాటి చంద్రకళ తిరుమలేష్ గుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- వై.ఎస్. కరుణాకర్**



**దేవరకొండ ఏప్రిల్ 14( మహాప్రభ)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వై.ఎస్. కరుణాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని, అంబేద్కర్ చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.టి (స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు),బత్తుల అమర్ కుమార్, పొన్నెబోయిన సైదులు,కంబాలపల్లి వెంకటయ్య, కొండ్రాపల్లి రమేష్,తాళ్ల సురేష్,వలమల్ల అంజనేయులు,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ధోనియాల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**దేవరకొండ ఏప్రిల్ 14( మహాప్రభ )** దేవరకొండ డివిజన్లోని ధోనియాల గ్రామంలో డా.భీంరావు రాంజీ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన సుమారు 100 మంది ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత సైనిక్ దల్ కొండమల్లెపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్,వీ౹ాా నియోజకవర్గ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య,మాజీ సర్పంచ్ గుండాల యాదయ్య యాదవ్, ఇరిగి సహదేవులు,దాసరి సత్యనారాయణ, కున్ రెడ్డి శ్రీను, ఇడమోని సైదులు,అందుగుల జంగయ్య,ఎలిమినేటి రాములు,ఎలిమినేటి నరేష్,అందుగుల శ్రీను,అందుగుల లక్ష్మయ్య,సందె రాములు,దాసరి యాదగిరి, బాతుక రామకృష్ణ,గుండాల ఏడుకొండలు, బోడ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి**




**మేడ్చల్ ఏప్రిల్ 14 (మహాప్రభ)** భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా పలువురు నేతలు యాప్రాల్ అంబేద్కర్ విగ్రహం వద్ద అతనికి పూలమాలను సమర్పించి ఘనంగా సన్మానించారు మన స్థానిక ఎమ్మెల్యే అయిన మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అతను అనేకమైన ఎస్సీ ఎస్టీ నిధులు మన నియోజకవర్గంలో ఉన్నాయి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా అంబేద్కర్ గారికి ఘనంగా పొగుడుతూ భారతదేశంలో స్వతంత్రము మరియు సమానాత్వమును ఇచ్చినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ గారినీ మరొకసారి నా యొక్క వందనాలు అని తెలిపారు

## యావాపూర్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.



**తూప్రాన్, ఏప్రిల్ 14 (మహాప్రభ)** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ ఫాల్కే, భారతరత్న బిరుదాంకితులైన భీమ్ రావు అంబేద్కర్ గారి జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన నాయకులు మరియు గ్రామ సర్పంచ్ యంజాల స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మహనీయుడైన అంబేద్కర్ చేసిన త్యాగం మరువలేనిదని ఆనాటి రోజులు గొప్ప గొప్ప చదువులు చదివిన అంబేద్కర్ పైననే కుల వివక్షత చూపించిన సందర్భాలు అనేకం ఉండడంతో ఆయన విరోచిత పోరాటం చేసి తన యొక్క మేధాశక్తితో గొప్ప చదువులను అభ్యసించి దళిత పీడిత హరిజన బహుజనులకు రాజ్యాంగంలో గొప్ప హక్కులను కల్పించిన మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన చేసిన సేవలను ఈ సందర్భంలో కొరియాడారు. ఉప సర్పంచ్ హన్మంతు, అంబేద్కర్ యువజన అధ్యక్షులు రామని రఘువంశి, ఉపాధ్యక్షుడు సి హెచ్. నవీన్ కార్యదర్శి శ్రీకాంత్, సీనియర్ నాయకులు బుగ్గ స్వామి, బక్కని కుమార్, ఏ. స్వామి, ఆర్. స్వామి యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో డీజీపీ



**కామారెడ్డి, ఏప్రిల్ 14: (మహాప్రభ)** జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి డీజీపీ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తదితరులు కూడా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ గౌరవ వందనం సమర్పించారు.

### రామాయంపేట పట్టణంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**రామాయంపేట మహాప్రభ 14 ఏప్రిల్** ఈరోజు రామాయంపేట పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు పల్లె జితేందర్ గౌడ్ .సుప్రభాతరావు. కౌన్సిలర్లు చౌదరి చరిత. మద్దెల మాధవి. ప్రవీణ్ మరియు కార్యకర్తలు యూత్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా ఘనపూర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు.



**తూప్రాన్, ఏప్రిల్ 14 (మహాప్రభ)** నాటి రోజుల్లో అట్టడుగు అణగారిన, బడుగు బలహీన వర్గాల, పీడిత, ప్రజానీకానికి కుల వివక్షత అనేది విపరీతంగా ఉండేది. బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం భీమ్ రావ్ అంబేద్కర్ విరోచిత పోరాట ఫలితమే నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ లు అనుభవిస్తున్న స్వేచ్ఛ జీవితం. ప్రపంచ మేధావి బాబా సాహెబ్ ఫాల్కే, భారతరత్న బిరుదాంకితులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను తూప్రాన్ మండలం ఘనాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం యువకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నాయకులు గ్రామంలోని పలు వీధుల గుండా జై భీమ్ జై జై భీమ్ అని నినాదాలు చేస్తూ ఘనాపూర్ లోని ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇందులో గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాగుల ఎల్లం, గొల్లపల్లి మహేష్, ఏడెల్లి నాగరాజ్, బిట్ల రవి, నరసాపురం స్వామి, బండారు సుధాకర్, నరసాపురం చందు, నరసాపురం కుమార్, ఏడెల్లి స్వామి, బిట్ల రాజు, యువకులు, తదితరులు ఉన్నారు.

## చిన్న గొట్టిముక్కల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**శివంపేట ఏప్రిల్ 14 (మహాప్రభ):** శివంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞానవేత్త, మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల, మత, పార్టీలకతీతంగా అందరూ ఐక్యమత్యం తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు బల్కంపేట వీరస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ గారి జీవితం ఆదర్శప్రాయామని, సామాజిక సమానత్వం కోసం ఎంతో పోరాటం చేశారన్నారు. వారి ఆశయ సాధన కోసం ఏలాంటి భేదభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా అందరూ ముందుకు నడవాలి అన్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ సింగాయపల్లి నారాయణరావు, ఉపసర్పంచ్ వడ్ల పాపయ్య చారి మరియు వార్డు సభ్యులు గుద్దేటి రాములు, భోదనం రమేష్, పానుగంటి దుర్గయ్య, మరియు ముఖ్య నాయకులు లక్ష్మయ్య గారి భీమారావు, మాజీ ఎంపిటిసి నువ్వుల దశరథ, నరేందర్, సయ్యద్ ఇతేషం, కర్రే రాములు, మరియు గ్రామ పెద్దలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఎస్పీ చేతుల మీదుగా దళిత సేవారత్న అవార్డు ప్రధానం...

-తూప్రాన్ మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ కు అరుదైన గౌరవం...
-సీనియర్ నాయకులు సామల అశోక్
సర్దల నరసింహులు.. లకు ఘన సన్మానం..



**మెదక్ ఏప్రిల్ 14,(మహాప్రభ)**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహించిన షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అవార్డుల ప్రధానోత్సవం లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా తూప్రాన్ మాజీ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ కు దళిత సేవ రత్న అవార్డును ప్రధానం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.. తూప్రాన్ మండల ప్రజలకు మున్సిపల్ ప్రజలకు సేవలందించిన మామిడి వెంకటేష్ కు అరుదైన గౌరవం లభించింది.. మరియు జిల్లా నాయకులు సామల అశోక్ కుమార్, సర్దల నరసింహులు వీరికి కూడా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ గారు సేవ రత్న అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు అనంతరం వీరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సేవ చేసే దళిత నాయకులను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా ప్రదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు...

## వైభవంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ





**పాపన్నపేట, ఏప్రిల్ 14 ( మహాప్రభ )**
మండల కేంద్రం పాపన్నపేటలో మంగళవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ,జయంతి కార్యక్రమం అట్టహసంగా జరిగింది. గ్రామంలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు హాజరై నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జై భీమ్ .. జై అంబేద్కర్ నినాదాలతో సంస్థాన్ పాపన్నపేట మారుమోగింది. తహశీల్దార్ కార్యాలయం సమీపన ఈ వేడుక కన్నుల పండువగా సాగింది. గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,మాజీ ప్రజాప్రతినిధులు గురుమూర్తి గౌడ్,ఆకుల శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,సర్పంచులు దండెం సుశీల దుర్గయ్య,శ్రీను,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు .. దన్ బాబు,బాచారం బాబు,ఎర్రోళ్ల రాజు,ప్రశాంత్,నీరుడి ప్రదీప్ కుమార్,హరీష్,కుంటిగారి శివ,రాజు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామాయంపేట ఏప్రిల్ 14 మహాప్రభ**
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు అధికారులు యువజన సంఘాలు దళిత సంఘాలు, బీసీ సంఘాల నాయకులు హాజరయ్యారు. మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దానికి మున్సిపల్ చైర్ పర్సన్ బెజవాడ లావణ్య నాగరాజు గుప్తా వైస్ చైర్పర్సన్ పోచమ్మ ల నవనీత గణేష్, ఎస్ఐ నాగరాజు, పాలకవర్గ సభ్యులు అధికారులు ప్రజాప్రతినిధులు యువజన సంఘాలు దళిత సంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు . బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతో ముందు చూపుతో రాజ్ భరత రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి.

**మెదక్ జిల్లా -14ఏప్రిల్ (మహాప్రభ,).**



రాజ్యాంగ నిర్మాత డా భీంరావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పూలు వేశారు . ఈ కార్యక్రమాన్ని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య మాట్లాడుతూ దేశశీ లొ రాజ్యాంగశీ ను అమలు పరిచి అందరికి సమాన హక్కులు ఇచ్చారన్నారు. అలాగే, భీంరావు అంబేద్కర్ వంటి మహనీయుల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. యువత మరియు విద్యార్థులు భీంరావు అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ,విద్యార్థులు, యువకులు మరియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేటి యువత అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి





**నల్లగొండ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రామవతు రవీంద్ర కుమార్**

**దేవరకొండ ఏప్రిల్ 14( మహాప్రభ )**
దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు జరిగిందని నల్గొండ జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు.

-భారతదేశం ప్రపంచంలో అదిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా ఎదుగుతుంది అంటే అది అంబేద్కర్ రచించిన స్ఫూర్తి. అని వివరించారు

-నేటి యువత అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకోవాలి

-పేదరికం అనేది చదవుకోవడానికి అడ్డు రాకూడదని అంబేద్కర్ చూసి నేర్చుకోవాలి తెలిపారు.

-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వంలేదు అని అన్నారు.

-ఆనాడు కేసీఆర్ గారు ఒక్కో విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదివించారు అని గుర్తు చేశారు.

దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే..సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టిన ఒకే ఒక్క నాయకుడు మన కేసీఆర్ అని తెలిపారు.

-ఈ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున్న కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేస్తే..ఇది కేసీఆర్ పెట్టించిండు అని రేవంత్ రెడ్డి దానికి తాళం వేపించి పెట్టిండు అని అన్నారు.

-కనీసం అంబేద్కర్ కు దండ కూడా వేయని సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలియజేశారు.

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు.. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని గుడిపల్లి మండలం చిలుకమర్రి గ్రామంలో సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......భారతదేశం ప్రపంచంలో అదిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా ఎదుగుతుంది అంటే అది అంబేద్కర్ రచించిన స్ఫూర్తి అని ఆయన అన్నారు. నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు.

-పేదరికం అనేది చదవుకోవడానికి అడ్డు రాకూడదని అంబేద్కర్ చూసి నేర్చుకోవాలి అని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వంలేదు అని ఆయన అన్నారు. దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే..సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టిన ఒకే ఒక్క నాయకుడు మన కేసీఆర్ అని ఆయన అన్నారు. కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ అని తెలిపారు. మహోన్నతమైనవని అన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు పరిచిందని గుర్తు చేసుకున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం బీఆర్ఎస్ సర్కార్ ప్రాధాన్యతాక్రమంలో అమలుపరచిన ఆర్థిక సామాజిక విధానాలలో బాబాసాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు. దళితుల అభివృద్ధికోసం వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక ప్రగతినిధి ( ఎస్సీ సబ్ ప్లాన్) చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టీఎస్ ప్రైడ్ కార్యక్రమం నేటికీ సత్ఫలితాలనిస్తున్నదన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పే దళిత పారిశ్రామిక వేత్తలకు కేసీఆర్ సర్కార్ పావలా వడ్డీకే రుణాలను అందించిందన్నారు. మార్కెట్ కమిటీల్లో కాంట్రాక్టు పనుల్లో దళితులకు రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గురుకులాలు సాధిస్తున్న అద్భుత విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ సర్కార్ గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించిందన్నారు. విద్యతో పాటు పలు అనుబంధ రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను ఇప్పించిందన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు ఎదుగుతుండడాన్ని ప్రపంచం ప్రశంసిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. విదేశీ విద్యానిధి ద్వారా దళిత గిరిజన బిడ్డలకు ప్రభుత్వం విదేశీ విద్యనందిస్తున్నదన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా కుల రహిత సమాజానికి బాటలు వేసేందుకు ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల పక్షపాతి అన్నారు. హైదరాబాద్ నగరంలో హుస్సేన్ సాగర్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేసీఆర్ సర్కార్ అవిష్కరించిందన్నారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును పెట్టిందన్నారు. కేసీఆర్ సర్కార్ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతూ దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్,వద్యా రమేష్ నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు వల్లపురెడ్డి, ఎంపీ రెడ్డి ,గ్రాజా చైర్మన్ నర్సింహా రెడ్డి,స్థానిక సర్పంచ్ అశ్విని రాజేందర్ రెడ్డి , గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి , మాజీ ఎంపీపీ పార్వతి చందూ నాయక్ , మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహా , మునగాల అంజి రెడ్డి,గోలి గిరి,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, వివిధ పార్టీల ల నాయకులూ , ప్రజా ప్రతినిధులు కులసంఘాల తదితరులు ఉన్నారు.

## ఘనంగా బిఆర్. అంబేద్కర్ 135వ జయంతి

**మెదక్ ఏప్రిల్ 14,(మహాప్రభ)**
మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధి కాలనీలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. కాంగ్రెస్ పార్టీ 27వ వార్డ్ ఇంచార్జ్ గిద్దకింది ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ యువకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం, సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు పోరాడిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. చిన్ననాటి నుంచి ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ పట్టుదలతో ఉన్నత విద్యలు అభ్యసించి, పలు డాక్టరేట్‌లు సాధించి దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. భారత



రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ దేశానికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రూపుదిద్దారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో మహిళల హక్కుల పరిరక్షణ కోసం బిల్లు ప్రవేశపెట్టిన తొలి నాయకుడిగా ఆయన నిలిచారని గుర్తుచేశారు. ఆ బిల్లు ఆమోదం పొందని సందర్భంలో తన పదవికి రాజీనామా చేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యునిగా తిరిగి ఎన్నిక కావడం ఆయన గొప్పతనాన్ని చాటిందన్నారు. స్వతంత్ర భారతదేశానికి ప్రజాస్వామ్య పునాదులను బలపరిచిన మహనీయుడిగా, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛలకు బాటలు వేసిన దూరదృష్టి గల నాయకుడిగా అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దళిత, పీడిత వర్గాల వికాసానికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువకులు మరియు స్థానిక నాయకులు బోడెల్లి లక్ష్మణ్, అస్తగల కుమార్, సురేష్, నాగేంద్ర, రోహిత్, చదల్ జానకిరామ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి.

-మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి
-అంబాజీపేటలో ఘనంగా
ఎల్లమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవం.

**మెదక్ జిల్లా -14ఏప్రిల్ (మహాప్రభ )**
రేణుక ఎల్లమ్మ అమ్మవారి కృపతో మెదక్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా శంకరంపేట్ ఆర్ మండలంలోని అంబాజీపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం మాజీ డిప్యూటీ



స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ఈ పరాభవనామ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలుకూరి లక్ష్మారెడ్డి, డా. సత్యనారాయణ, అంబాజీపేట గ్రామ నాయకులు కొమురవెల్లి నార గౌడ్, సుంకరి చంద్ర గౌడ్, కొమురవెల్లి మల్లేష్ గౌడ్, సుంకరి ఏళ్ళ గౌడ్, సుంకరి స్వామి గౌడ్, సాన మోహన్, రాజ్ కుమార్, తాళ్ల ఈశ్వర్, సుంకరి నాగరాజు, సుంకరి ప్రభు గౌడ్, కొమురవెల్లి బన్నీ, విఠల్, నర్సింలు, మండల ముఖ్య నాయకులు, గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# ఈవీలపై టాటా భారీ ఆఫర్లు

### రూ.3.30 లక్షల వరకు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ



**న్యూఢిల్లీ,**
దేశవ్యాప్తంగా ఈవీ కొనుగోలుదారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో టాటా మోటర్స్ ప్రత్యేకంగా రాయితీలను ప్రకటించింది. ప్రస్తుత నెలకుగాను అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ల కింద ఈవీలపై రూ. 3. 30 లక్షల వరకు తగ్గింపు పొందవచ్చునని తెలిపింది. టిగోర్, పంచ్, నెక్సాన్, కర్వ్, హారియర్ ఎస్‌యూవీతోపాటు టియాగో హ్యాచ్‌బ్యాక్‌ను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. వీటిలో కర్వ్ ఈవీపై రూ. 3. 3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపింది. ఎక్స్ఛేంజ్ బోనస్‌తోపాటు ఇతర డిస్కౌంట్లు కలుపుకొని మొత్తంగా రూ. 3 లక్షలకు పైగా ఆఫర్ ఇస్తున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ కారు రూ. 17. 49 లక్షల నుంచి రూ. 22. 24 లక్షల లోపు దిగిరానున్నది. దీంతోపాటు పంచ్‌పై రూ. 1. 40 లక్షల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. వీటిలో రూ. 1. 10 లక్షల బోనస్‌తోపాటు రూ. 30 వేల వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ పొందవచ్చునని తెలిపింది.ప్రస్తుతం ఈ కారు రూ. 9. 99 లక్షలు మొదలుకొని రూ. 14. 44 లక్షల లోపు లభించనున్నది. అలాగే హారియర్ ఈవీపై రూ. 1. 5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు వెల్లడించింది. వీటిలో లక్ష రూపాయలు బోనస్ కింద, మరో రూ. 50 వేలు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద లభించనున్నాయి. ప్రస్తుతం హారియర్ రూ. 21. 49 లక్షల నుంచి రూ. 30. 23 లక్షల లోపు ధరకు విక్రయిస్తున్నది. టియాగో ఈవీపై రూ. 1. 2 లక్షల వరకు ఆదాకానున్నది. దీంట్లో లక్ష రూపాయలు బోనస్ కింద, మరో రూ. 20 వేలు ఎక్స్ఛేంజ్ కింద అందిస్తున్నది. ఈ కారు ధర రూ. 7. 99 లక్షల నుంచి రూ. 11. 14 లక్షలకు దిగిరానున్నది. నెక్సాన్ ఈవీపై రూ. 50 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది.

## ఇండిగో సమ్మర్ సేల్ ఆఫర్




**నూఢిల్లీ,**
ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో..వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా సమ్మర్ సేల్ పేరుతో ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'సమ్మర్ గేటవే' సేల్ కింద దేశీయ, అంతర్జాతీయ విమాన టికెట్లపై 10 శాతం వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది.ఈ నెల 17 వరకు బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జూలై 1 నుంచి అక్టోబర్ 9 లోగా ఎప్పుడైనా ప్రయాణం చేయవచ్చునని సూచించింది. ఈ ఆఫర్లు కంపెనీ వెబ్‌సైట్, మొబైల్ యాప్, వాట్సప్ సర్వీసెస్(7065145858)లతో బుకింగ్ చేసుకోవచ్చును. వీటితోపాటు ఫాస్ట్ ఫార్వర్డ్ సర్వీసులపై 70 శాతం రాయితీ ఇస్తున్న సంస్థ, బ్యాగేజ్‌పై 50 శాతం తగ్గింపుతో అందిస్తున్నది.

# గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ

**న్యూఢిల్లీ,** గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్(ఈటీఎఫ్)ల్లోకి రూ. 31,561 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కిందటేడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన పెట్టుబడులతో పోలిస్తే ఆరింతలు పెరిగాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా(ఆంఫీ) తాజాగా వెల్లడించింది.మరోవైపు, అక్టోబర్-డిసెంబర్ మధ్యకాలంలో వచ్చిన రూ. 23,132 కోట్లతో పోలిస్తే 36 శాతం ఎగబాకయని పేర్కొంది. మార్చి నెలలోనే రూ. 2,266 కోట్ల పెట్టుబడులు ఆకర్షించిన గోల్డ్ ఈటీఎఫ్‌లు..ఫిబ్రవరి నెలలో రూ. 5,255 కోట్లు, జనవరి నెలలో రూ. 24, 040 కోట్లు పెట్టుబడులు వచ్చాయి.




# చెన్నై చమక్.. కోల్‌కతాపై ఘన విజయం

### ఘోరంగా విఫలమైన బ్యాటర్లు రాణించిన నూర్, శాంసన్



**చెన్నై**
ఐపీఎల్‌లో మాజీ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్(సీఎస్‌కే) వరస విజయాల జోరు కొనసాగుతున్నది. లీగ్‌లో తొలుత తడబడ్డ చెన్నై ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయంతో గాడిలో పడింది. మంగళవారం సొంతగడ్డపై జరిగిన పోరులో చెన్నై 32 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై ఘన విజయం సాధించింది. దిగ్గజ మహేంద్రసింగ్ ధోనీ గైర్హాజరీలో బరిలోకి దిగిన చెన్నై సమష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. తొలుత సంజూ శాంసన్ (32 బంతుల్లో 48, 4ఫోర్లు, 3సిక్స్‌లు), డెవాల్డ్ బ్రెవిస్ (29 బంతుల్లో 41, 4ఫోర్లు, 2సిక్స్‌లు) రాణించడంతో చెన్నై 20 ఓవర్లలో 192/5 స్కోరు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (7) మరోమారు ఘోరంగా నిరాశపర్చగా, గత మ్యాచ్ సెంచరీ హీరో శాంసన్..చెన్నైకి పెద్దదిక్కుగా మారాడు. ఆయూశ్ మాత్రె (17 బంతుల్లో 38, 6ఫోర్లు, 2సిక్స్‌లు)తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. సీఎస్‌కే బ్యాటర్లకు మూకుతాడు వేస్తూ కోల్‌కతా స్పిన్నర్లు సునీల్ నరైన్ (1/21), అనుకూల్ రాయ్ (1/21), వరుణ్ చక్రవర్తి (3-0-26-0) పొదుపు పాటించారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన కోల్‌కతా 20 ఓవర్లలో 160/7 స్కోరు చేసింది. రమణ్‌దీప్‌సింగ్(35), రోవ్‌మన్ పావెల్(31 నాటౌట్) టాప్‌స్కోరర్‌గా నిలువగా, మిగతావారు బ్యాట్లు ఝులిపించడంలో విఫలమై స్వల్ప స్కోర్లకు పరిమితమయ్యారు. నూర్ అహ్మద్ (3/21), కంబోజ్ (2/26) ధాటికి కోల్‌కతా ఘోరంగా కుదేలైంది. దీంతో ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లాడిన కోల్‌కతా నాలుగింటిలో ఓడి కనీసం బోణీ కొట్టలేకపోగా, చెన్నై వరుసగా రెండో విజయంతో ఆకట్టుకుంది.

**శాంసన్, బ్రెవిస్ రాణించగా :** తొలుత టాస్ గెలిచిన కోల్‌కతా..చెన్నైని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. లీగ్‌లో విజయమెరుగని కోల్‌కతా అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో విఫలమవుతూనే ఉన్నది. ఇప్పటికీ సరైన కాంబినేషన్ లేక చేజేతులా మ్యాచ్‌లను వదులుకుంటున్నది. చెన్నైతో మ్యాచ్‌లోనూ అదే సీన్ పునరావృతం అయ్యింది. కెప్టెన్ రుతురాజ్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేశామనుకున్న కోల్‌కతాకు శాంసన్, మాత్రె రూపంలో ప్రతిఘటన ఎదురైంది. లీగ్‌లో సెంచరీతో ఫామ్ అందుకున్న శాంసన్..మాత్రె జతగా కీలక ఇన్నింగ్స్‌కు తెరతీశాడు. వైభవ్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ మూడు బంతులను శాంసన్ వరుసగా బౌండరీలు కొట్టి తన ఫామ్‌ను చాటుకున్నాడు. మరో ఎండ్‌లో మాత్రె..శాంసన్‌ను అనుసరించాడు. గ్రీన్ నాలుగో ఓవర్‌లో మాత్రె రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లతో 21 పరుగులు పిండుకున్నాడు. అదే జోరు కొనసాగిస్తూ ఆరోరా ఆరో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగిన మాత్రె..రమణ్‌దీప్‌సింగ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో రెండో వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇన్నింగ్స్ కుదురుకుంటున్న తరుణంలో శాంసన్ కూడా ఔట్ కావడంతో ఒత్తిడిలోకి వెళ్లిన చెన్నైని బ్రెవిస్ ఆదుకున్నాడు. సర్ఫరాజ్‌ఖాన్(23)తో కలిసి బ్రెవిస్ బౌండరీలతో చెలరేగాడు. మిడిల్ ఓవర్లలో కోల్‌కతా స్పిన్నర్లు కట్టుదిట్టం చేయడంతో పరుగుల రాక ఒకింత మందగించింది. లేకపోతే చెన్నై భారీ స్కోరు అందుకునేది.

**కోల్‌కతా ధమాల్ :** బౌలింగ్‌లో ఒకింత ఆకట్టుకున్న కోల్‌కతా బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమైంది. ఓపెనర్ ఫిన్ అలెన్(1) సింగిల్ డిజిట్ స్కోరుకు పరిమితం కాగా, సునీల్ నరైన్(24), కెప్టెన్ రహానే(28), రఘువంశీ(27) క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. రింకూసింగ్(6), గ్రీన్(0) మరోమారు ఘోరంగా విఫలమయ్యారు. ఆఖర్లో రమణ్‌దీప్‌సింగ్(23 బంతుల్లో 35, 4ఫోర్లు, సిక్స్), పావెల్(22 బంతుల్లో 31 నాటౌట్, ఫోర్, రెండు సిక్స్‌లు) చెలరేగినా సాధించాల్సిన లక్ష్యం పెద్దగా ఉండటంతో గెలుపు సాధ్యం కాలేదు.

**సంక్షిప్త స్కోర్లు**
**చెన్నై:** 20 ఓవర్లలో 192/5(శాంసన్ 48, బ్రెవిస్ 41, త్యాగి 2/35, నరైన్ 1/21),
**కోల్‌కతా:** 20 ఓవర్లలో 160/7(రమణ్‌దీప్ 35, పావెల్ 31 నాటౌట్, నూర్ 3/21, కంబోజ్ 2/32)

**ఐపీఎల్-2026**

| జట్లు | ఆ | గె | ఓ | ఫ.తే | పా | ర.రే |
|---|---|---|---|---|---|---|
| రాజస్థాన్ | 5 | 4 | 1 | 0 | 8 | 0.339 |
| పంజాబ్ | 4 | 3 | 0 | 1 | 7 | 0.720 |
| బెంగళూరు | 4 | 3 | 1 | 0 | 6 | 1.143 |
| హైదరాబాద్ | 5 | 2 | 3 | 0 | 4 | 0.576 |
| ఢిల్లీ | 4 | 2 | 2 | 0 | 4 | 0.322 |
| గుజరాత్ | 4 | 2 | 2 | 0 | 4 | -0.029 |
| లక్నో | 4 | 2 | 2 | 0 | 4 | -0.427 |
| చెన్నై | 5 | 2 | 3 | 0 | 4 | -0.346 |
| ముంబై | 4 | 1 | 3 | 0 | 2 | -0.772 |
| కోల్‌కతా | 5 | 0 | 4 | 1 | 1 | -1.333 |

నోట్: ఆ: ఆడినవి, గె: గెలిచినవి, ఓ: ఓడినవి, పా: పాయింట్లు, ర.రే: రన్‌రేట్, ఫ.తే: ఫలితం తేలనివి

## స్పోర్ట్స్

## శాంసన్‌కు ఐసీసీ అవార్డు





దుబాయ్
భారత్ టీ20 ప్రపంచకప్ గెలువడంలో కీలకంగా వ్యవహరించిన స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్‌ను ఐసీసీ అవార్డు వరించింది. మార్చి నెలకు గాను శాంసన్ ఈ అవార్డు సొంతం చేసుకున్నాడు. స్వదేశం వేదికగా జరిగిన మెగాటోర్నీలో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన టీమ్‌ఇండియా..వరుసగా రెండో టైటిల్‌ను నిలబెట్టుకుంది. టోర్నీలో తొలి మ్యాచ్‌లకు దూరంగా ఉన్న శాంసన్..కీలకమైన దశలో తనదైన శైలిలో విజృంభించి జట్టుకు చిరస్మరణీయ విజయాలందించాడు.జింబాబ్వేపై 24 పరుగులతో మొదలైన శాంసన్ దూకుడు వెస్టిండీస్‌పై 97, ఇంగ్లండ్‌తో సెమీస్‌లో 89, ఫైనల్లో కివీస్‌పై 89 పరుగులతో మొత్తంగా 199 ?రైస్టెక్‌రేట్‌తో 275 పరుగులతో మ్యాన్ ఆఫ్ ద సిరీస్ కైవసం చేసుకున్నాడు. తన కెరీర్‌లో శాంసన్‌కు ఇది తొలి మంత్లీ ఐసీసీ అవార్డు. మహిళల విషయానికొస్తే న్యూజిలాండ్ క్రికెటర్ అమెలీ కెర్‌కు ఐసీసీ అవార్డు సొంతం చేసుకుంది.

# అనుకున్న తేదీకే 'టాక్సిక్'

## పుకార్లను నమ్మవద్దన్న మేకర్స్

కన్నడ స్టార్ నటుడు యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమా విడుదల వాయిదా పడిందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ వార్తలపై చిత్ర బృందం తాజాగా స్పందిస్తూ క్లారిటీనిచ్చింది. ఈ సినిమాను అనుకున్న తేదీ ప్రకారమే జూన్ 4 వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. తొలుత ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయాలని భావించినప్పటికీ ఇరాన్ -అమెరికా వార్ నేపథ్యంలో వాయిదా వేసుకుంది.ప్రస్తుతం యశ్ ఈ సినిమా ప్రమోషన్ల కోసం అమెరికాలోని లాస్ వెగాస్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సినీమాకాన్' వేడుకలో పాల్గొంటున్నారు. దీనిని కేవలం పాన్-ఇండియా స్థాయిలోనే కాకుండా గ్లోబల్ మార్కెట్‌లోనూ భారీగా విడుదల చేసేందుకు టీమ్ ప్లాన్ చేస్తోంది. 1940 నుండి 1970 మధ్య కాలంలో గోవా గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ వంటి అగ్ర తారలు నటిస్తున్నారు.







# బాబోయ్.. నెట్టింట గత్తరలేపుతున్న యాంకరమ్మ..

స్రవంతి చొక్కారపు గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ప్రస్తుతం తెలుగు ప్రజలకు ఆమె యాంకర్ గా సుపరిచితమే. బిగ్ బాస్ షో ద్వారా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన స్రవంతి.. ప్రస్తుతం యాంకర్ గా, నటిగా బిజీగా ఉంటున్నారు. ఇప్పుడిప్పుడే సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ వెండితెరపై సందడి చేస్తున్నారు.స్రవంతి కెరీర్ ప్రారంభంలో రాజశేఖర్ నటించిన 'మహంకాళి' వంటి చిత్రాల్లో చిన్న పాత్రలు పోషించారు. అయితే, వివాహం తర్వాత ఆమె ఇండస్ట్రీకి దూరమయ్యారు. కానీ జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, ఆమె ఒక జ్యూయెలరీ షాపులో సేల్స్ గర్ల్ గా కూడా పని చేశారు.గంటల కొద్దీ నిలబడటం కష్టమైనప్పటికీ కుటుంబం కోసం ఆ పనిని కొనసాగించారు. ఆర్థిక పరిస్థితులే ఆమెను తిరిగి ఇండస్ట్రీ వైపు నడిపించాయి. ఈసారి నటిగా కాకుండా యాంకర్ గా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. తన వాక్చాతుర్యంతో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.ముఖ్యంగా తెలుగు రియాలిటీ షో 'బిగ్ బాస్' లో రెండుసార్లు పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ సినిమా వేడుక జరిగినా స్రవంతి ఉండాల్సిందే అన్నంతగా ఆమె బిజీ అయిపోయారు. కేవలం యాంకరింగ్ కే పరిమితం కాకుండా, స్రవంతి ఇప్పుడు నటిగా కూడా రాణిస్తున్నారు.ఇటీవల సుహాస్ నటించిన హే బలవంత్ సినిమాలో ముఖ్య పాత్ర పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఒక సాదాసీదా అమ్మాయి నుంచి, సేల్స్ గర్ల్ గా పనిచేసి, నేడు టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ యాంకర్ గా ఎదగడం వెనుక స్రవంతి పడ్డ కష్టం అపారం.

# లెనిన్స్ నుంచి రేపు సాంగ్ విడుదల

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.






# ఆ టాలీవుడ్ స్టార్ హీరోతో అలియా భట్..

## పాన్ ఇండియా ప్రాజెక్టులో బాలీవుడ్ బ్యూటీ..

బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ క్రేజ్ గురించి తెలిసిందే. హిందీలో తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసిన ఈ అమ్మడు.. గంగుబాయి కతియవాడి వంటి సినిమాతో జాతీయ అవార్డ్ అందుకుంది. గ్లామరస్ కథానాయికగా.. ఇటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ మెప్పించింది. ఇదివరకే తెలుగులో ఓ సినిమాలో కనిపించి దక్షిణాది సినీ ప్రియుల హృదయాలు గెలుచుకుంది అలియా.తాజాగా ఈ అమ్మడు మరోసారి తెలుగు తెరపై సందడి చేయనుందని టాక్. రాబోయే పాన్ ఇండియా తెలుగు చిత్రంలో ఓ కీలకపాత్రలో ఈ ముద్దుగుమ్మ కనిపించనుందని టాక్. ఆ సినిమాలో ఒక ముఖ్య పాత్ర కోసం అలియా పేరును పరిశీలిస్తున్నారట మేకర్స్. ఇది ఖరారైతే మరోసారి తెలుగు సినీప్రియులను ఈ అమ్మడు అలరించడం ఖాయమని తెలుస్తోంది.ఇప్పటికే ఆ ప్రాజెక్ట్ పై దేశవ్యాప్తంగా విపరీతమైన బజ్ నెలకొంది. ఎప్పుడెప్పుడు ఆ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అడియన్స్. ఈ క్రమంలోనే మోస్ట్ అవైటెడ్ చిత్రంలో ఇప్పుడు అలియా సైతం భాగమవుతుందనే టాక్ వినిపించడంతో ఆ ప్రాజెక్ట్ పై మరింత హైప్ ఏర్పడింది. ఇంతకీ ఆ ప్రాజెక్ట్ ఏంటీ.? అనే విషయాలు తెలుసుకుందామా.ఎన్టీఆర్ హీరోగా డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న లేటేస్ట్ చిత్రం డ్రాగన్ (ప్రచారంలో ఉన్న పేరు). కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ కోసం ఎన్టీఆర్ లుక్ పూర్తిగా మార్చేశారు. కండలు తిరిగిన దేహంతో ఇటీవల షేర్ చేసిన ఫోటోతో అభిమానులకు సర్ ప్రైజ్ ఇచ్చారు.ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ డ్రాగన్ సినిమాలో ఓ పవర్ ఫుల్ పాత్రలో అలియా భట్ కనిపించనున్నారట. ఈ సినిమాలో డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఓ పవర్ ఫుల్ పాత్రను డిజైన్ చేశారని.. అందులో కథానాయికగా రోల్ కోసం అలియా పేరు పరిశీలిస్తున్నారని టాక్. గతంలో ఆర్ఆర్ఆర్ చిత్రంలో సీత పాత్రలో కనిపించింది అలియా.

# జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి



హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హ్హా తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో.ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com